తమిళనాడు • మంగళవారం 8 జనవరి 2019 ఆంధ్రజ్యోతి

# 13 ఏళ్ళ స్పాస్టిక్ చైల్డ్‌కు న్యూరోసర్జికల్ ఆపరేషన్

అడయార్, జనవరి 7: స్థానిక పోరూరులో ఉన్న శ్రీరామచంద్ర మెడికల్ సెంటర్‌లో 13 యేళ్ళ స్పాస్టిక్ చైల్డ్‌కు న్యూరోసర్జికల్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్ గురించి ఆస్పత్రి సీనియర్ న్యూరోసర్జరీ వైద్యుడు కే విశ్వనాథన్ మాట్లాడుతూ, 13 యేళ్ళ బాలికకు పుట్టుకతోనే సెరెబ్రల్ పాల్సీ అనే ఆపరేషన్ చేశారు. సిజేరియన్ ద్వారా పురుడు పోసుకున్న బాలిక మెదడు పెరుగుదలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరా కూడా తక్కువగా జరుగుతోంది. ఈ కారణంగా ఈ బాలిక అనేక రకాల సమస్యలను ఎదుర్కొంది. ఈ బాలిక తల్లిదండ్రులు చిన్నారి పుట్టినప్పటి నుంచి వివిధ రకాల వైద్యంతో పాటు ఫిజియోథెరపీ కూడా చేయించారు.. అయినప్పటికీ ఆ బాలిక ఆరోగ్యం ఏమాత్రం కుదుట పడలేదు. ఈ నేపథ్యంలో ఆ బాలికను పరీక్షించిన ఎస్ఆర్ఎంసీ వైద్యులు సెలెక్టివ్ డోర్సల్ రిజోటమీ అనే ప్రత్యేకమైన న్యూరోజర్జికల్ ఆపరేషన్‌ను విజయంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ చిన్నారి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నట్టు వైద్యులు వెల్లడించారు.